క్లుప్తంగా

ముగిసిన నాగార్పమ్మ ఉత్సవాలు



ఉదయగిరి: మండలంలోని సున్నంవారిచింతల గ్రామంలో జరుగుతున్న శ్రీనాగార్పమ్మ తల్లి ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. శనివా రం రాత్రి గణపతిపూజ, పుణ్యాఃవచనం, నవగ్రహ మండపారాధన, అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు, గ్రామో త్సవం నిర్వహించారు. ఆదివారం బండ్లు పొం గళ్ల కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

గ్రామదేవత పోలేరమ్మకు పొంగళ్లు



వరికుంటపాడు: మండలంలోని విరువూరులో ఆదివారం భక్తులు గ్రామదేవత పోలేరమ్మకు పొంగళ్లు పొంగించారు. మారుతీనగర్‌కు చెం దిన మహిళలు రామాలయం వద్ద నుంచి పొం గళ్ల సామగ్రిని కొత్త బుట్టల్లో పెట్టుకొని గ్రామో త్సవంగా అమ్మవారి ఆలయానికి చేరుకు న్నారు. పొంగళ్లు పొంగించి నైవేద్యాలు సమ ర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఘన సన్మానం



మర్రిపాడు: మండలంలోని కృష్ణాపురం జవ హర్ నవోదయ పాఠశాల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తూ గత నెల 29న ఉద్యోగ విరమణ చేసిన ఎస్.శ్రీనివాసరావును ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, స్థానిక నాయకులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి శ్రీనివాసరావు చేసిన కృషిని కొనియాడారు.

వావిలేరులో ఉచిత వైద్యశిబిరం



చేజర్ల: మండలంలోని వావిలేరు గ్రామంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహిం చి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. సుమారు 120 మందికి వైద్యప రీక్షలు చేసినట్లు వైద్యులు తెలిపారు. కార్య క్రమంలో సర్పంచ్ జి.రాంబాబు, వైద్యులు సుబ్రహ్మణ్యం, రమేష్, పెంచలయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి సన్మానం



ముంజీర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉదయగిరి: ఉదయగిరి పట్టణానికి చెందిన దుర్వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయుడు షేక్ ముంజీర్‌అహ్మద్ ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన నేపథ్యంలో ఆదివారం స్థానిక షాదీమంజిల్‌లో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మస్తాన్‌వలి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు షేక్ ముంజీర్ అహ్మద్ ఎంతో మంది విద్యార్థులను ఉన్నతం గా తీర్చిదిద్దారని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఈఓలు పి.మోహనరావు, అల్లా భక్షు, జి.ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎండీ ఖాజా తది తరులు పాల్గొన్నారు.

బైక్ చోరీపై కేసు నమోదు

ఉదయగిరి: మండలంలోని అన్నంపల్లి గ్రామం లో బైక్ చోరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.ఇంద్రసేనారెడ్డి ఆదివారం తెలిపారు. అన్నం పల్లికి చెందిన నల్లు అంజయ్య తన బైక్‌ను ఇం టి వద్ద నిలిపి ఉండగా ఈ నెల 3వ తేదీ రాత్రి కాకర్ల మాల్యాద్రి అనే వ్యక్తి చోరీ చేశాడని ఫిర్యాదు చేశాడని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఆదర్శ విద్యార్థులు.. చదువులో దిట్ట

- ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులు
- ప్రత్యేక శిక్షణతో ఉత్తమ ఫలితాలు



దుత్తలూరు: వారంతా పేద, మధ్య తరగతి కుటుం బాలకు చెందిన విద్యార్థులు. తల్లిదండ్రుల కష్టా లను గమనించి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యా యుల ప్రోత్సాహంతో బాగా చదివి కేంద్ర ప్రభుత్వం ఏటా 8వ తరగతి విద్యార్థులకు నిర్వ హించే ఎన్‌ఎంఎంఎస్ 2023–24 సంవత్సరంలో ప్రతిభ చాటి ఉపకార వేతనానికి ఎంపికయ్యారు. దుత్తలూరు ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థినులు అర్హత సాధించారు. వీరికి 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాలుగేళ్ల పాటు ప్రతి ఏటా రూ.12 వేల చొప్పున ఉపకార వేతనం అందుకోనున్నారు. పాఠశాల నెలకొలి ్పనప్పటి నుంచి ఇప్పటివరకు 29 మంది విద్యా ర్థులు ఈ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు ప్రిన్సి పల్ సైమన్‌రావు తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా చదివాను



7వ తరగతి నుంచే ఉపకార వేతనాల పరీక్షకు సంబంధించి అంశాలను చదువుతూ వచ్చాను. 8వ తరగతి మొదటి నుంచే పాఠశాలలో ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ తీసుకుని ఎన్‌ఎంఎంఎస్ అర్హత పరీక్ష రాసి ఎంపికయ్యాను. భవిష్యత్‌లో బాగా చదివి ఇంజినీర్ కావాలన్నదే నా లక్ష్యం. – జి.మధుప్రియ

ఉపాధ్యాయుల శిక్షణతోనే..



పాఠశాలలో ఉపాధ్యా యుల శిక్షణతోనే ఎన్‌ఎం ఎంఎస్ పరీక్ష రాసి ప్రతిభ చాటాను. మా తల్లిదం డ్రులు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు. నాకు భవిష్యత్‌లో బాగా చదివి డాక్టర్ కావాలనుంది. – బి.లక్ష్మీపూజిత

డాక్టర్ కావాలన్నదే నా లక్ష్యం



ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో అర్హత సాధించడం నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిం ది. ఉపాధ్యాయులు ఇచ్చిన శిక్షణ నా విజయా నికి తోడ్పడింది. భవిష్యత్‌లో డాక్టర్ కావాలనే లక్ష్యంతో ముందుకెళ్తా. – ఎస్‌కే అఫ్రీన్

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం



ఎన్‌ఎంఎంఎస్ ఉపకార వేతన పరీక్షకు ప్రతి ఏటా 8వ తరగతి విద్యా ర్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నాం. ప్రతి ఏటా మా పాఠశాల విద్యార్థులు ఎన్‌ఎంఎం ఎస్‌కు ఎంపిక కావడం సంతోషంగా ఉంది. – సైమన్‌రావు, ప్రిన్సిపల్

మాయమాటలు చెప్పి నగదు స్వాహా

ఉదయగిరి: 'ఓ పెద్దాయనా.. రోడ్డుపై డబ్బులు పడి ఉన్నాయి.. నీవేనా.. నావి కాదయ్యా.. అయినా ఓసారి జేబు చూసుకో..' అనగానే వెంటనే ఆ పెద్దాయన తన జేబులో ఉన్న డబ్బులు చేతిలోకి తీసు కొని నా డబ్బులు నా దగ్గరే ఉన్నాయి.. అనగానే ఓ వ్యక్తి అవి లాక్కొని ఉడాయించిన ఘటన ఆదివారం దాసరపల్లి–ఉదయగిరి గ్రామం మధ్య 167వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాలు.. దాసరపల్లికి చెందిన దివ్యాంగుడైన సయ్యద్ అమీ రుల్లా గ్రామంలో చిన్నపాటి దుకాణం నిర్వహించు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. సరుకుల కోసమని తన మూడు చక్రాల వాహనంపై ఉదయగిరికి వస్తున్నాడు. ఈ నేపథ్యంలో వెనుక వైపు బైక్‌పై వస్తున్న ఓ వ్యక్తి రోడ్డుపై డబ్బులు పడి ఉన్నాయి.. అవి నీవేనా అంటూ బండి ఆపాడు. లేదయ్యా.. నావి కాదన్నాడు ఆ పెద్దాయన. అయినా ఒకసారి జేబు చూసుకోమనగా వెంటనే అమీరుల్లా తన జేబులో ఉన్న రూ.8 వేల నగదు చేతిలోకి తీసుకోగా ఆ వ్యక్తి డబ్బులు లాక్కొని అక్కడి నుంచి ఉడాయించాడు. మోసపోయానని తెలుసుకున్న అమీరుల్లా వెంటనే పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి నిం దితుడి కోసం గాలిస్తున్నారు. పెట్రోలు బంకు వద్ద సీసీ కెమెరాలు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మార్పీఎస్‌తోనే మాదిగలకు ఆత్మగౌరవం



దుత్తలూరు: ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కలిగిరిలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

దుత్తలూరు: ఎమ్మార్పీఎస్‌తోనే మాదిగలకు ఆత్మగౌ రవం పెరిగిందని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయ కుడు గొల్లపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఎమ్మార్పీ ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపకుడు మందాకృష్ణ మాదిగ పుట్టినరోజు సంద ర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం నం దిపాడు మార్గంలో ఉన్న మాదిగ భవనం ఆవర ణలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జి గొల్లప ల్లి మోహన్‌రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్య దర్శి గంగపట్ల సింహాద్రి, నాయకులు యద్దనపూడి రమణయ్య, ముంగర రమణయ్య, రామకృష్ణ, యనమల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం ఎస్సీకాలనీలో..

సీతారామపురం: స్థానిక ఎస్సీకాలనీలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కొడవటికొంటి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో నాయకులు రాజేష్, సూర్యతేజ, నాగ రాజు, పవన్, బాబు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కలిగిరిలో..

కలిగిరి: స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవర ణలో ఆదివారం ఎమార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

వరికుంటపాడులో..

వరికుంటపాడు: మండల కేంద్రమైన వరికుం టపాడులో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో ఎమ్మార్పీయస్ జిల్లా కోకన్వీనర్ తాతపూడి డేవిడ్, నాయకులు కాకి అంకయ్య, చేవూరి రవితేజ, శేషం రమేష్, కొండిపోగు ప్రసాద్, బక్కా శ్రీనివా సులు, కాకి హరి, యశ్వంత్‌పాల్, ప్రభాకర్ తదిత రులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా వేళల్లో మార్పులు

దుత్తలూరు: మండలంలోని నర్రవాడ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ నర్రవాడ రూరల్ వ్యవసాయ ఫీడర్ కింద సోమవారం నుంచి వారం రోజు లపాటు వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళల్లో మార్పులు చేస్తున్నట్లు డిస్కం ఏఈ వెంక టసుబ్బయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. నర్రవాడ, తెడ్డుపాడు గ్రామాల పరిధిలోని వ్యవసాయదారులకు ఉదయం 5 నుంచి 10 గం టల వరకు, మరలా సాయంత్రం 5 నుంచి 7 గం టల వరకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

వలంటీర్‌కు నివాళి



శివకుమార్‌రాజు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

సీతారామపురం: సీతారామపురం గ్రామ వలం టీర్ పాలగిరి శివకుమార్‌రాజు (24) ఆదివారం మృతిచెందిన నేపథ్యంలో వైఎస్సార్ సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఘన నివాళులర్పిం చారు. శివకుమార్‌రాజు నివాసానికి వెళ్లి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృ తుడి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు పీసీ అల్లూరురా జు, అక్కి భాస్కర్‌రెడ్డి, అయ్యవారిపల్లి సర్పం చ్ దుర్గాప్రసాద్, పిడతల ఓబులేసు, దంతిక జయపాల్, పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఉదయగిరి: స్థానిక ఐబీఎల్ యూత్ మూమెం ట్ కార్యాలయంలో ఆదివారం 'యువత – ఆదర్శ సమాజం' అనే అంశంపై చర్చాగోష్ఠి నిర్వహించి వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు ఇందా దుల్లా మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 14వ తేదీ వరకు 'యువత – ఆదర్శ సమాజం' పేరిట రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతలో నైతిక విలువలు పెంపొందించి ఆరోగ్యకర సమాజ స్థాపనలో భాగస్వాములను చేయా లనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతిని ధులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వైద్య శిబిరాన్ని స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. 300 మందికి వైద్య పరీక్షలను డాక్టర్లు శ్రీధర్‌రెడ్డి, సత్యనాథ్, కృష్ణమూర్తి ఆధ్వ ర్యంలో జరిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్య క్షుడు అనంతరామారావు, కార్యదర్శి వెంకటసు రేంద్రబాబు, కోశాధికారి సాయిరామ్ తదిత రులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో వైద్యశాల భవనం

- అదనపు భవనం మంజూరు కోసం ఎదురుచూపులు

అనుమసముద్రంపేట: మండల కేంద్రం ఏఎస్‌పే టలోని ప్రభుత్వ వైద్యశాల పాత భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. 1963లో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం కూలే స్థితిలో ఉం ది. అయితే దీనిపై వైద్యసిబ్బంది అనేక సార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు స్పందించడం లేదని తెలుస్తోంది. పక్కనే మరో భవనం ఉన్నప్పటికీ వసతులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇద్దరు వైద్యులతో పాటు సిబ్బంది కూడా ఉన్నారు. కాగా ఈ వైద్య శాలలో ఫార్మాసిస్ట్, ల్యాబ్ సౌకర్యం లేవు. రోగులు వైద్యశాలకు వచ్చే సమయంలో కూర్చునేందుకు స్థలం లేక అసౌకర్యంగా వైద్యం చేయించుకుని వెళ్లిపోతుంటారు. ఫార్మాసిస్ట్ గది చిన్నది కావడంతో ప్రభుత్వం పంపిన మందులు సైతం మరో గదిలో ఉంచాల్సివస్తోంది. మరు గుదొడ్లు లేక రోగులు నానా అవస్థలు పడుతు న్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికా రులకు తెలిపినప్పటికీ ప్రయోజనం లేకపోయిం దని వైద్యసిబ్బంది చెబుతున్నారు. ఆయుర్వేద వైద్యసేవలు సైతం పాత భవనంలో అందిస్తు న్నారు. ఇప్పటికైనా మంత్రులు, జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి తక్షణం పాత భవ నాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ వైద్యశాల భవనం

అదనపు భవనం మంజూరు చేయండి

ఏఎస్‌పేటలోని ప్రభుత్వ వైద్యశాలకు అదనపు భవనం మంజూరు చేయించాలని ఎన్నోసార్లు జిల్లా అధికారులను కోరాం. ప్రస్తుతం వైద్యశా లలో ఫార్మాసిస్ట్ గది, ల్యాబ్‌లలో సరైన సౌక ర్యాలు లేవు. సమావేశాలు జరుపుకునేందుకు భవనం లేక చెట్ల కిందనే నిర్వహించుకుంటున్నాం . పాత భవనం ఎప్పుడు కూలుతుందోనని భయంగా ఉంది. అధికారులు స్పందించి నూతన భవనం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలి. – డాక్టర్ మంజుల



పెచ్చులూడిన శ్లాబ్

తుమ్మాలమ్మకు పాల పొంగళ్లు



ప్రత్యేక అలంకరణలో తుమ్మాలమ్మ తల్లి



పొంగళ్లు పొంగించేందుకు వస్తున్న భక్తులు

సోమశిల: అనంతసాగరం మండల పరిధిలోని పాతదేవరాయపల్లి గ్రామదేవత శ్రీతుమ్మాలమ్మ తల్లికి గ్రామస్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో పాల పొంగళ్లు పొంగించి నైవేద్యాలు సమర్పించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహ కులు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం కీలు గుర్రాల ప్రదర్శనలు, తప్పెట్లు మోతలు, బాణసంచా పేలుళ్ల మధ్య మహిళలు తమ గృహాల నుంచి కొత్త గంపల్లో పొం గలి సామగ్రిని పెట్టుకుని ఆలయం వద్దకు చేరు కున్నారు. పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు తెలిపారు.

వైభవంగా అచ్చమాంబ తిరునాళ్లు



అచ్చమాంబ - వెంగమనాయుడు దంపతుల గ్రామోత్సవం



ఎడ్ల బండ లాగుడు పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

- వేడుకగా గ్రామోత్సవం
- ఉత్సాహంగా బండ లాగుడు పోటీలు

మర్రిపాడు: మండలంలోని పొంగూరు కండ్రిక సమీపంలో ఉన్న అచ్చమాంబ పేరంటాలు ఆల యంలో అమ్మవారి తిరునాళ్లు ఆదివారంతో ముగిశాయి. శనివారం రాత్రి అచ్చమాంబ – వెంగ మనాయుడు దంపతులను విశేషంగా అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా పండరి భజన, చెక్క భజన, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. స్వామి, అమ్మ వార్లకు ఊరేగింపు నిర్వహించగా, భక్తులు దర్శిం చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం నిర్వహించిన బండ లాగుడు పోటీల్లో వైఎస్సార్ జిల్లాకు చెందిన ఎడ్లు విజేతలుగా నిలిచాయి. వైఎ స్సార్ జిల్లా పోతిరెడ్డిపల్లికి చెందిన సూరారెడ్డి ఎడ్లు విజేతగా నిలవగా పొంగూరు సర్పంచ్ ఉర్లగంటి శ్రీనివాసులురెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మోదేపల్లి అచ్చయ్యనాయుడు, సీఐ వేణు, ఎస్సై విశ్వనాథరెడ్డి విజేతలకు రూ.35 వేలు నగదు బహుమతి అందజే శారు. రెండో స్థానంలో నిలిచిన అదే జిల్లాకు చెం దిన ఎడ్ల యజమానికి రూ.25 వేల నగదు బహుమతి అందజేశారు.

వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

ఉదయగిరి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖ రరెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా మండల కేం ద్రాలు, గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని వైఎ స్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. నియో జకవర్గ కేంద్రం ఉదయగిరిలో నిర్వహించే వైఎ స్సార్ జయంతి వేడుకల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉదయగి రిలోని ట్యాంక్‌బండ్‌పై ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించి అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

సీతారామపురం: మండల కేంద్రమైన సీతారామ పురం బస్టాండ్ సెంటర్‌లో సోమవారం ఉదయం 8 గంటలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖ రరెడ్డి జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు వైఎ స్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు.

కలిగిరి: మండల కేంద్రం కలిగిరిలో సోమవారం ఉదయం 9 గంటలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు నిర్వహిం చనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యా ద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆత్మకూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశే ఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఆత్మ కూరు నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహిం చనున్నారు. మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో, మర్రిపాడులో, 10.30 గంటలకు ఆత్మకూరు పట్టణంలోని ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ విగ్రహా లకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించ నున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు.

మర్రిపాడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశే ఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఉదయం 9.30 గంటలకు మండల కేంద్రం మర్రి పాడులోని జేసీఎస్ కార్యాలయంలో నిర్వహిస్తు న్నట్లు జేసీఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు, సచివాలయ కన్వీ నర్లు, గృహసారథులు, ప్రజలు పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు.

నూతన కార్యవర్గంలో అల్లూరు వాసులకు చోటు

అల్లూరు: బ్రాహ్మణ సేవా సంఘాల సమితి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం నెల్లూరులోని డీఎస్ఆర్ కల్యాణ మండపంలో జరి గింది. జిల్లా నూతన కార్యవర్గంలో అల్లూరుకు చెం దిన కామకోలను వెంకట రాధాకృష్ణ ఉపాధ్యక్షు డుగా, గుడా సుధాకర్, దూళిపాళ్ల గోపాల్, కాళహస్తి రాధాకృష్ణ కార్యవర్గ సభ్యులుగా, అన్నదాత రమాదేవి మహిళ విభాగం సంయుక్త కార్యదర్శిగా, జిల్లా అర్చక సమాఖ్య విభాగం ఉపాధ్యక్షుడిగా ముప్పిరాళ్ల అనిల్‌శర్మ, జిల్లా అర్చక పురోహిత విభా గంలో ఉపాధ్యక్షులుగా ఉదయగిరి వెంకట ఫణిసా గర్ దీక్షితులు, యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా కారుమంచి కార్తీక్‌శర్మ, కార్యవర్గ సభ్యులుగా కోదాటి నాగర్జునశర్మ, కారుమంచి సుబ్బారావు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.



మనుబోలమ్మకు ప్రత్యేక పూజలు

మనుబోలు : మనుబోలు పెద్ద చెరువు గట్టున వెల సిన గ్రామదేవతలు మనుబోలమ్మ, నాగార్పమ్మ లకు ఆదివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఏడాదంతా వర్షాలు బాగా కురిసి పాడి పంటలతో కళకళలాడాలని కోరుకుం టూ అమ్మవార్లకు చలిపిండి, పానకాలు, పొంగళ్లను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించారు. అర్చకుడు ఫణీంద్రశర్మ గ్రామదేవతలకు ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



ప్రత్యేకాలంకరణలో మనుబోలమ్మ

ఘనంగా ఇంగ్లిష్ ఆరాధన వార్షికోత్సవం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ది ఛాంబర్స్ మెమోరియల్ డానీహాల్ ఇంగ్లిష్ వర్షిప్ సర్వీస్ 180వ వార్షికోత్స వాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వీఆర్సీ సెంటర్‌లోని బాప్టిస్ట్ చర్చి డానీహాల్లో కార్యక్రమాలను డాక్టర్ వైటీ మిత్ర నేతృత్వంలో ఇంగ్లిష్ సర్వీస్ చాప్లిన్ రెవరెండ్ డేవిడ్ లివింగ్‌స్టన్ అధ్యక్షతన జరిపారు. హైద రాబాద్ స్వాంతన సేవా సమితి డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ మృత్యుంజయ వాక్యోపదేశం చేశారు. ఇంగ్లిష్ ఆరాధన పరంపరను రెవరెండ్లు శ్యామ్‌సన్‌కుమార్, డేవిడ్ దయాసాగర్, సాల్మాన్, కోటేశ్వరరావు, శ్రీధర్, డాక్టర్ నిర్మల్ కుమార్, హరిపాల్ వివరించారు. వైటీ మిత్ర, డేవిడ్ లివింగ్‌స్టన్, మృత్యుంజయతో పాటు వివిధ చర్చిల పాస్టర్లను సత్కరించారు. క్వాయిర్ ఆల పించిన ప్రత్యేక గీతాలు అలరించాయి. అసోసియేట్ చాప్లిన్ డాక్టర్ రాజకుమారి, సెక్రటరీ శరత్ స్టీవెన్సన్, బర్సర్ ప్రేమలివింగ్‌స్టన్, క్వాయిర్ డైరెక్టర్ శారా ప్రవీణ, కృపారాజన్, సునీల్, జానీజో, విజయపాల్, సైమన్ మోసెస్ తదితరులు పాల్గొన్నారు.

